## మహా జాతరకు రూ.2 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్, పాపన్నపేట, జనవరి 27, ప్రభాతవార్త:**
తెలంగాణలో రెండవ అతిపెదద్ద జాతరగా పేరున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత జాతర ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఒ సార శ్రీనివాస్‌లు వేరు వేరుగా పేర్కొన్నారు. జాతరను పురష్కరించుకుని ఆలయానికి వచ్చే ఆయా ప్రాంతా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా సౌకర్యాలు కల్పిస్తామని, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక ఏడుపాయల ఆలయ జాతర ఘనంగా జరిగేలా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తన వంతుగా కృషి చేస్తూ, ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించుకుంటూ వస్తున్నారని చెప్పవచ్చు. ఆలయంలో జరిగే జాతర ఉత్సవాలకు ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు హైద్రాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ఎంపికి ఆహ్వాన పత్రిక అందజేత



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**శివ్వంపేట, జనవరి27 ప్రభాతవార్త:** శివ్వంపేటలో నిర్మించి భగళాముఖి అమ్మవారి శక్తిపీఠంలో ఫిబ్ర వరి 8, 9, 10వ తేదీలలో జరిగే విగ్రహ ప్రతిష్ట మహో త్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన మంత్రులతో పాటు, వివిధ రాష్ట్రాల పీఠాధిప తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రము ఖులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రికలు అందజేయనున్నారు. దీంట్లో భాగంగా శుక్రవా రం దేవాలయం (శక్తిపీఠం) వ్యవస్థాపకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, ట్రస్టు సభ్యులు హైకోర్టు న్యాయ వాది శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త తదితరుల ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలను ప్రత్యక్షంగా కలిసి ఆహ్వాన పత్రికలను అందేశారు.



కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

**కంది, జనవరి 27, ప్రభాతవార్త:** జిల్లాలో కొనసాగుతున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాలను పురుష్కరించుకుని గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన కందిలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని డాక్టర్ శరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగుల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. శిబిరానికి చేరుకున్న ప్రజలతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించి అందుతున్న సేవలను అడగి తెలుసుకున్నారు. శుక్రవారం శిబిరానికి చేరుకున్న 3 వందల మంఇకి కంటి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ ఉషారాణి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె విశ్వప్రసాద్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, కంది ఉప సర్పంచ్ ఖాజా ఖురేషి, కో-ఆప్షన్ సభ్యులు ఖురేసి ఖాన్, పంచాయితీ కార్యదర్శి విద్యాధర్‌గౌడ్, నాయకులు, వార్డు సభ్యులు సనాహుల్ హఖ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి : శంకర్**



కలెక్టర్‌కు వినతి ప త్రం అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొండపోచమ్మ-మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన 22 మంది దళిత భూ నిర్వాసితులు కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సర్వే నెం.133లో ప్లాట్లు కొనుగోలు చేయగా రైల్వేలైన్ నిర్మాణానికి మరోసారి భూములను తీసు కొని నిర్వాసితులుగా చేశారని తెలిపారు. కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు దాసరి ఏగొండస్వామి, బ్యాగరి వేణు, మహేందర్, దేవేందర్, యాదయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ యాత్ర

**-పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి**

**శివ్వంపేట, జనవరి27 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత దేశ సమైఖ్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపడుతున్న బారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా హాత్ సేహాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి రాష్ట్ర నాయకులు రొండమల్లారెడ్డితో కలిసి శుక్రవారం మాట్లాడారు. దేశ సమైఖ్యత, సమగ్రత కోసం ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేపడుతున్న 3500 కిలోమీటర్ల భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా దేశంలోని ప్రతి పౌరుడికి రాహుల్ గాంధీ సందేశం చేరవేయాలనే ఉద్దేశంతో చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే సదుద్దేశంతో పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కాని పరిస్థితుల్లో జరుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ యాత్ర కొనసాగించడం జరుగుతుందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా అనవసరమైన విషయాలను చర్చకు తీసుకొచ్చి సమస్యలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, రొండ మల్లారెడ్డిలు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణం కోసం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసిన గానీ, దేశం నిర్మాణంలో చేసి త్యాగాలను, చరిత్రను మరిచిపోకుండా కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ప్రజలను కోరుతూ 60 రోజుల పాటు ప్రతి ఇంటింటికీ చేరేవిధంగా హాత్ సే హాత్ కార్యక్రమం కొనసాగుతుందని వారు చెప్పారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని హరవర్ధన్‌రెడ్డి, రొండ మల్లారెడ్డిలు అన్నారు.

### కలెక్టర్ శరత్ చేతుల మీదుగా అవార్డు అందజేత

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 27, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని సీనియర్ ఫోటో జర్నలిస్టు తలారి మురళి ఫోటోగ్రఫీలో చూపించిన ప్రతిభకు గాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అవార్డును అందజేశారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ శరత్ ఫోటో జర్నలిస్టులకు అవార్డుతో పాటు ప్రశాంస పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా ఫోటో జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేశానన్నారు. అదే విధంగా ఛాయ చిత్రాల ద్వారా ప్రజలను, అధికారులను ఎప్పటికప్పుడు మేలు కొల్పానని అందకు గాను తనకు ఈ అవార్డు వచ్చిందన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**చేర్యాల/కొమురవెల్లి/మద్దూరు/బెజ్జంకి, జనవరి 27, ప్రభాతవార్త :**
కంటి చూపు సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు పురపాలక సంఘం భవనంలో, మద్దూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను అయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నేతృత్వంలో జరుగుతున్న గొప్ప కార్యక్రమం కంటి వెలుగు కార్యక్రమన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ శిబిరాలను వచ్చి చికిత్సలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం అద్దాలు అవసరం ఉంటే వెంటనే అందించడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరిని ఉచిత శిబిరాలను తరలించాలన్నారు. అయన వెంట డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కాశీనాథ్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు కొమురవెల్లి మండల పరిధిలోని ఐనాపూర్‌లో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అయన వెంట ఎంపిడిఓ అనురాధ, వైస్ ఎంపిపి కాయుత రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ రామాణారెడ్డి తదితరులు ఉన్నారు.

**బెజ్జంకిలో..**

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, బేగంపేట ప్రభుత్వ పాఠశాల



ఐనాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

అవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాలను శుక్రవారం జడ్పీ సీఈవో రమేష్, హుస్నాబాద్ డివిజన్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్‌లు సందర్శించి కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే బేగంపేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ దమ్మని రాము, కంటి వెలుగు మానిటరింగ్ అఫీసర్ వినోద్ బాబ్జీ, ఎంపిఓ విష్ణు, సర్పంచ్‌లు ద్యావనపల్లి మంజుల,చింతలపల్లి సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ప్రణీత్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

## సబ్బండ వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

**ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**తొగుట, జనవరి 27, ప్రభాతవార్త :**
సబ్బండ వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లిలో రూ.5 లక్షలతో నిర్మించతలపెట్టిన వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్‌కు ఎంపి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలవారు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో సిఎం కెసిఆర్ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ మోడల్‌గా దేశ వ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమాన్ని తీసుకురావడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించడం ఖాయమన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను విడతల వారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు వరలక్ష్మీ స్వామి, ఎంపిటిసి మాష్టి సుమలత కనకయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, ఉప సర్పంచ్ రాజిరెడ్డితో పాటు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డెర సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మొరం తవ్వకాలు

## అర్ధరాత్రుల్లో మొరం తరలింపు.. చోద్యం చూస్తున్న అధికారులు

**జోగిపేట, జనవరి 27, ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా వెంచర్లు ఏర్పాటవుతుండటంతో మొరంకు డిమాండ్ బాగా పెరిగింది. అయితే మొరం తవ్వకాలకు అనుమతి లేకపవటంతో ముందుగానే అవసరమైన అధికారులతో సంప్రదింపులు జరిపి సర్దుబాట్లు చేసుకున్న అనంతరం అర్ధరాత్రిలో మొరం తవ్వకాలు జరుపుతూ తమ పని కానిచ్చేస్తున్నారు. అందోలు చెరువుకట్ట కింద నూతనంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్‌కోసం ఇటీవలే పెద్దమొత్తంలో మొరం తరలించారు. రోడ్డు మట్టానికి ఈ వెంచర్ ఒక మీటరకుపైగా కిందికి ఉండటంతో రోడ్డుమట్టానికి సమానంగా ఉండేలా సిం చేసేందుకు మొరం పోయాల్సి ఉంది. ఇక్కడ ఏర్పాటవుతున్న వెంచర్‌ను అందోలు-సంగారెడ్డి రోడ్డుకు సమానంగా చేయాలంటే భారీస్థాయిలో మొరం అవసరం. ఈమేరకు అందోలుకు చెందిన ఓ ప్రజాప్రతినిధి భర్త, మరో నాయకులు కలిసి ఈ వెంచర్‌కు అవసరమైన మొరం తరలించేందుకు సదరు వెంచర్ యజమానితో ఒప్పందం కుదుర్చుకున్నారు. అందుకని టిప్పర్‌కు ఐదు వేల చొప్పున మొరం తరలించేందుకు సర్దుబాట్లు చేసుకున్నట్లు తెలిసింది. అనంతరం మొరం తరలింపు విషయంలో ఎక్కడెక్కడ ఎవరెవరితో ఇబ్బందులు వస్తాయో, ఎవరెవరికి ఎంతమేర ముట్టచెప్పాలన్న విషయాలన్నీ సర్దుబాట్లు చేసుకుని రెవెన్యూశాఖ, పోలీసువారి నుంచి ఎలాంటి ఇబ్బందిలేకుండా అవసరమైన మామూళ్లను వారికి అందచేసినట్లు తెలుస్తుంది. కేవలం రెవెన్యూ, పోలీసులేకాకుండా ప్రత్యేకంగా మొరం తరలింపు విషయంలో ప్రధానంగా ఎవరి నుంచయితే తీవ్రమైన ఇబ్బంది వచ్చే అవకాశం ఉందో వారికి కూడా భారీస్థాయిలో ముడుపులు అందచేశారు. అనంతరం అర్ధరాత్రి సమయంలో సుమారు ఐదువందల టిప్పర్లకుపైగా మొరాన్ని అందోలు చెరువుకట్ట కింద ఉన్న పెట్రోలుబంకు పక్కన ఏర్పాటవుతున్న వెంచర్‌లోకి ఇటీవలే తరలించారు. కేవలం ఇక్కడికే కాకుండా ఇదే అదనుగా మరికొంత మొరాన్నికూడా ఇతరులకు వ్యక్తిగతంగా అవసరమున్నవారికి తరలించారు.

**అందోలు గుట్టలో అడ్డగోలుగా మొరం తవ్వకాలు!**



వెంచర్లోకి తరలించిన మొరాన్ని చదును చేసిన దృశ్యం

అందోలులోని 1141 సర్వే నెంబరులోఉన్న గుట్టలో అడ్డగోలుగా అక్రమంగా మొరం తవ్వకాలు అవసరాన్ని బట్టి జరుపుతూనే ఉన్నారు. ఇందులో 161 జాతీయ రహదారికి మొరం అవసరంకోసం అప్పట్లో అనుమతి ఇచ్చారు. ఆ అనుమతి ఎప్పుడో పూర్తయింది. కాగా ఎక్కడైనా వెంచర్లు ఏర్పాటవుతున్నా, వ్యక్తిగతంగా ఇండ్ల నిర్మాణం జరుగుతున్నా వారికి మొరం అవసరమైనపక్షంలో అందోలులో కొంతమందిని సంప్రదిస్తే అర్ధరాత్రుల్లో దొంగచాటుగా మొరాన్ని ఇక్కడి నుంచి అవసరమున్నచోటికి పంపుతున్నారు. ఈ విషయంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ముందస్తుగానే మామూళ్లు అప్పజెప్పుతుండటంతోనే ఇక్కడినుంచి మొరం అక్రమంగా తరలిస్తున్నా కూడా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఎదుర్కొనాల్సి వస్తుంది. అక్రమంగా మొరం తరలిస్తున్న వారికి లక్షల్లో కలిసివస్తుండటంతో నామమాత్రపు మామూల్లు అధికారులకు అప్పజెప్తూ లక్షల్లో తమ జేబులు నింపుకుంటున్నారని, దీనివల్ల ప్రభుత్వాదాయానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంలో కఠినమైన చర్యలు చేపట్టకపోతే ఇకముందుకూడా ఈ మొరం అక్రమ తరలింపు ఆపటం అంత సులువుకాదని వలువురు పేర్కొంటున్నారు.



మున్సిపల్ చైర్మన్‌కు పూల బొకే అందజేస్తున్న కమిషనర్, పాలకవర్గ సభ్యులు

## సిఎం కెసిఆర్‌తోనే మున్సిపాలిటీ అభివృద్ధి

**-మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్, జనవరి 27 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, కార్మికులతో కలిసి చైర్మన్ రాజమౌళి, పాలకవర్గ సభ్యులు కేక్ కట్‌చేసి కార్మికులు, సిబ్బందితో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందంజలో ఉందని, రాష్ట్రంలోనే మున్సిపాలిటీ రోల్‌మోడల్‌గా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌ను పట్టించుకున్న దాఖలాలే లేవని, సిఎం కెసిఆర్ నేతృత్వంలో అన్ని హంగులతో అభివృద్ధి జరిగిందన్నారు. వారి సారథ్యంలో మున్సిపల్ చైర్మన్‌గా ఉండి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా రెండు సంవత్సరాలలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌ను మరింత అభివృద్ధి చేస్తామని, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిల సహకారంతో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు బాలమణి, పంబాల అర్చన శివకుమార్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, బొగ్గుల చందు, అల్వాల బాలేష్, బిఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, మర్కంటి కనకయ్య, గంగిశెట్టి రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు ఉమర్, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రుణాల కోసం రోడ్డెక్కిన మైనార్టీలు



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న మైనార్టీ ముస్లింలు

**పాపన్నపేట, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి కోసం అందచేస్తున్న సబ్సీడీ రుణాల కోసం ధరఖాస్తుల సంఖ్యను పెంచి ఆర్జీదారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మైనార్టీలు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో చోటు చేసుకుంది. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీలకు రుణాలు మంజూరు చేసేందుకు మీ-సేవలో ధరఖాస్తులు చేసుకోవాలని సంబంధిత అధికారులు ప్రకటించడంతో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మైనార్టీలు పెద్ద సంఖ్యలో ఆర్జీలు చేసుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి 4 యూనిట్లు మంజూరు అయినట్లు అధికారులు పేర్కొనడంతో ధరఖాస్తు చేసుకున్న వారు ఆగ్రహానికి లోనై రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మెదక్-బొడ్మట్‌పల్లి రహదారిపై మైనార్టీలో రాస్తా రోకో చేయడంతో అటుగా వెళ్లే వాహనాలు ఎక్కడికి అక్కడే ఆగిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 108 ఆన్‌లైన్‌లో 5వందల రూపాయల వరకు ఖర్చు చేసుకుని ధరఖాస్తులు చేసుకున్నారని, అయితే 4 యూనిట్లు మాత్రమే మంజూరు అయినట్లు తీరికగా ఇంటర్వ్యూలకు వచ్చినప్పుడు చెప్పడం ఏమిటని వారు ప్రశ్నించారు. జనాభా ప్రతిపాధికన అర్హత కల్గిన అందరికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన వారికే మంజూరైన 4 యూనిట్లు కేటాయించేందుకు కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. రోడ్డు జామ్ కావడంతో విషయం తెలుసుకున్న పోలీసుటు సంఘటనా స్థలానికి చేరుకుని నిరసన కారులను శాంతిపచేసి రాస్తారోకో విరమించేలా చేశారు.

## పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహిస్తాం : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా చేపట్టాలని వంద శాతం నిర్మాణం పూర్తయిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రరెడ్డి శుక్రవారం హైదారాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవినీతికి అస్కారం లేకుండా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని ప్ర క్రియ పూర్తి అయ్యే వరకు కలెక్టర్లు ప్రతి రోజు పర్యవేక్షించాలని అమె అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రరెడ్డికి తెలిపారు. పదోన్నతఉలు, బదిలీలు పూర్తి అయ్యే వరకు ప్రతి రోజు ప్రత్యేకంగా పర్యవేక్షన చేస్తానని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 36 పాశాలల నిర్మాణాలు, మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు పూర్తి చేశామని వివరిచారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, డీఈవో

అవసరమైన ఫర్నిచర్ సమకూర్చడం జరిగిందన్నారు. పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాన్ఫరెన్స్‌లో సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఏబివీపి

**నర్సాపూర్, జనవరి 27.ప్రభాతవార్త:**
విద్యాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు నర్సాపూర్‌లో ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎబివిపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నర్సాపూర్‌లో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, పాఠశాలలో, కళాశాలల్లో, వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని , ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ శశికాంత్ మాట్లా డుతూ పెండింగ్ లో ఉన్నస్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయక పోవడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు.సంక్షేమ హాస్టళ్ళలో వసతులు లేకపోవడంతో పాటు నాణ్యమైన భోజనం లేకపోవడం వల్ల తెలంగాణాలో 24 వంది విద్యార్థులు చనిపోయారని తెలిపారు.ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న 3 వేల 800 కోట్ల రూపాయిలు విడుదల చేయాలన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్ళలో నాణ్యమైన బోజనం అందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎబివిపి అధ్వర్యంలో ఉధ్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యకమంలోజిల్లా ఎబివిపి జాయింట్ సెక్రటరి అక్షయ్‌గౌడ్, టౌన్ సెక్రటరి రాహుల్‌గౌడ్, జాయింట్ సెక్రటరి సుజిత్‌రెడ్డి, కార్తీక్, రంజిత్, గణేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి పరీక్షాపై చర్చ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మురళీయాదవ్

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

**నర్సాపూర్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న పరీక్షాపై చర్చ కార్యక్రమాన్ని నర్సాపూర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లోశుక్రవారం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ 400 మంది విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మురళీ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలన్నారు. కార్యక్రమంలో 10 వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ జి.రాజేందర్, ప్రిన్సిపాల్ సంగమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లిళ్లకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**మెదక్, జనవరి 27 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జరుగుతున్న నలుగురు పేదింటి అమ్మాయిల వివాహాలకు శుక్రవారం పుస్తెలు, మెట్టెలను బిఆర్ఎస్ పార్టీ శివ్వంపేట మండల కోశాధికారి, సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ అందజేశారు. కొల్చారం మండలం వసురాంతండాకు చెందిన బనావత్ కల్పన, బాల్‌సింగ్ దంపతుల కూతురు పూజ వివాహానికి, వెల్దుర్తి మండలానికి చెందిన ఆంజనేయులుగౌడ్, అనిత దంపతుల కూతురు జ్యోతి వివాహానికి హాజరై కొడకంచి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పుస్తెలు, మెట్టెలు అందజేశారు. అలాగే నర్సాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బొమ్మ లక్ష్మీ, చంద్రయ్య కూతురు శివలీల వివాహానికి హాజరైన పుస్తె మెట్టెలు బహుకరించారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన అనిత, నాగభూషణం దంపతుల కూతురు శిరీష వివాహానికి హాజరై పుస్తెలు, మెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో సేవారత్న అవార్డు గ్రహీత గంగాధర్, గొల్లపల్లి సర్పంచి క్రిష్ణ, ఉపసర్పంచి గణేష్‌గౌడ్, పెద్ద నర్సింలు, గొల్ల శ్రీశైలం, ఆంజనేయులు, గొల్లపల్లి నర్సింలు పాల్గొన్నారు.

## బూత్ కమిటీల ఏర్పాటుతోనే బిజెపి బలోపేతం

### జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



బూత్ కమిటీ పత్రాలను అందజేస్తున్న గడ్డం శ్రీనివాస్

**నర్సాపూర్, జనవరి 27 ప్రభాతవార్త:** గ్రామాల్లో పట్టణాల్లో బూత్ కమిటీల ఏర్పాటుతోనే బిజెపి బలోపేతం అవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయంలో నర్సాపూర్ మండలంలో ఏర్పాటైన బూత్ కమిటీలకు పత్రాలను పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావునాయక్‌తో కలిసి ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీల ఏర్పాటుతో బిజెపి జిల్లాలో పటిష్టవంతం అవుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు పోతురాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం నుంచి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి

### హోళియో దాసరి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శాఖమూరి యాదగిరి



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న సంఘం నేతలు

**నర్సాపూర్, జనవరి 27, ప్రభాతవార్త:** ఆర్డీఓ కార్యాలయం నుంచి కాకుండా తహసీల్దార్ కార్యాలయాల నుంచే హోళియో దాసరి కులస్తులకు కులధృవీకరణ పత్రాలను జారీ చేయాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శాఖమూరి యాదగిరి డిమాండ్‌చేశారు. శుక్రవారం హోళియో దాసరి సంఘం ఆధ్వర్యంలో నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ గ్రేసిబాయికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శాఖమూరి యాదగిరి మాట్లాడుతూ హోళియో దాసరి కులస్తులకు ఆర్డీఓ కార్యాలయం నుండి కులధృవీకరణ పత్రాలు ఇవ్వడంవల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హోళియో దాసరి కులస్తులకు మండల తహసీల్దార్ కార్యాలయం నుండే కులధృవీకరణ పత్రాలు జారీ చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోళియో దాసరి సంఘం నాయకులు రమేశ్ పాల్గొన్నారు.

## ఆర్డీఓ అశోక్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్

**తాండూరు, జనవరి 27 ప్రభాతవార్త :** గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను తలకిందులుగా ఎగరేసిన ఆర్డీఓ అశోక్ కుమార్‌పై చర్యలు తీసుకో వాలని తాండూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ వరాల శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా తాండూరు పట్టణం పాతతాండూరు అంబేద్కర్‌పార్కులో (బస్తీ దవఖాన) ఆర్డీఓ అశోక్‌కుమార్ జాగ్రత్తలు పాటించకుండా జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేసి జెండాను అవమానపరిచారని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**తాండూరు, జనవరి 27 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కౌన్సిలర్ మంకాల్ రాఘవేందర్ తెలిపారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని 26వ వార్డులో అగ్నిమాపక శాఖ అధికారులు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సి జాగ్రత్తలు, నివారణ చర్యలుపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు ఇళ్లలో వంట గ్యాస్‌లీకై మంటలు వ్యాపించినప్పుడు తడిబట్టతోగాని, ఏదైనా బకెట్‌నుగాని సిలిండర్‌పై మూసివేసి మంటలు ఆరిపోయేలా జాగ్రత్త పడాలని వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రఘు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దేముల్, జనవరి 27, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహి త్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయాంలో తాండూరు రూపురేఖలు మారి అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, ముదిని రాములు, యండి ముజీబ్, నాగెందర్, సయ్యద్, ఇబ్రాహీం, ధన్‌రాజ్, వై.బాల ప్ప, డి.గోపాల్‌రెడ్డి, హెచ్.అనంతయ్య, టి.బాలప్ప, టి.క్రిష్ణ, టి.చంద్ర య్య, యేసు, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో తెలంగాణ అగ్రగామి : మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 27, ప్రభాతవార్త :**
దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయి, అగ్రగామిగా నిలిచిందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో రూ. 1 కోటి నిధులతో చేపట్టనున్న నారాయణ చెరువు నీటి కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. అదే విదంగా మున్సిపాలిటిలోని బస్తీ దవాఖానాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, ప్రత్యేక ప్రణాళికలతో మున్సిపాలిటీలు, గ్రామాలు ఎనలేని అభివృద్ధి సాదించాయని తెలిపారు. ఏ పట్టణంలో చూసిన, గ్రామంలో చూసినా హరితహరం, వైకుంఠదామం, ప్రకృతి వనం, క్రీడా మైదానం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు జరిగాయని తెలిపారు. మున్సిపాలిటీలు ప్రణాళికబద్దంగా అభివృద్ధి చెందుతున్నాయని, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని ఒక్కొక్క వార్డులో రూ 2.5 కోట్లతో పనులు జరిగాయంటే ఏ పాటితో అభివృద్ధి పనులు జరుగుతున్నాయో అర్థం చేసుకోవ్చని తెలిపారు. దేశంలోనె తెలంగాణ అన్నింటిలో ముందుకు దూసుకుపోతున్నదన్నారు. అదే విదంగా కంటి వెలుగు కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతున్నదని, ఇంటి పెద్ద మనుషులను కొడుకులు, కోడళ్లు పట్టించుకోకున్న సీఎం కేసీఆర్ పెద్ద కొడుకుగా మారి పేదల కండ్లలో వెలుగు నింపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సాయిపేట శ్రీనివాస్, బాల్‌రాజ్, పెంటయ్య, జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సురేందర్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి

# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు సిద్ధమా..?

## ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్ రూరల్, జనవరి 27 (ప్రభాతవార్త):**
కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సవాల్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గురువారం రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లపై ఆరోపణలు, విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరగని అభివృద్ధిని తాను నాలుగేళ్లలో చేసి చూపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలతో రాజకీయంగా లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దత్తత తీసుకున్న కొడంగల్ ప్రాంతంలో మంత్రి కేటీఆర్ ఏం అభివృద్ధి చేశారోనని ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం సరైంది కాదన్నారు. గతంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరిగిన అభివృద్ధిపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమేనని సవాల్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దామోదర్‌రెడ్డి, విజయ్‌కుమార్, కోట్ల మహిపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, చాంద్‌పాష, నరోత్తంరెడ్డి, మధుసూదన్‌యాదవ్, మల్లయ్య, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో మెరుగైన ప్రజల జీవన ప్రమాణాలు : ప్రశాంత్‌రెడ్డి

**యాచారం, జనవరి 27 ప్రభాతవార్త**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర శుక్రవారం ఆరవ రోజు మండలంలోని నల్లవెల్లి గ్రామంలో కొనసాగింది. యాత్ర సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌళిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాజకీయాకలతీతంగా అమలు చేస్తూ ప్రజలందరికీ అందజేస్తూ వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపిందన్నారు. గ్రామంలోని ప్రాదమిక పాఠశాలలో మరమ్మత్తుల కోసం రూ. 20 లక్షలు, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి రోడ్డు నిర్మాణానికి రూ. 20 లోలు, డ్రైనేజి నిర్మాణానికి రూ. 5 లక్షలు, వడ్డెర సంఘ భవన నిర్మాణం కోసం రూ. 10 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాలకు రెండు వాలీబాల్ కిట్‌లను అందజేశారు. గ్రామంలో కలియతిరుగుతున్న క్రమంలో రామసాని జయమ్మ పుల్లయ్య యాదవ్ కోరిక మేరకు వారి ఇంటికి వెళ్లి జొన్నరొట్టెలను అల్పాహారంగా తీసుకున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సమద్, కైసర్‌లతో కలిసి మరో 15 మంది ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రవి, సీనియర్ నాయకులు ఒరుగంటి రవిగౌడ్, ప్రధాన కార్యదర్శి కందుకూరి కుమార్, మాజీ సర్పంచ్ జిల్లా రాములు, నాయకులు పాలకుర్ల లక్ష్మీపతి, గడ్డం శేఖర్, బుచ్చిరెడ్డి, సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తల్లారి మల్లేష్, పిఏసిఎస్ డైరెక్టర్లు మక్కపల్ల స్వరూపా శ్రీనివాస్, శశికళ, నాయకులు రాజునాయక్, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జొన్నరొట్టె తింటున్న ప్రశాంత్‌రెడ్డి

# పల్లె పల్లెకు పైలట్ రోహిత్‌రెడ్డి



కోట్‌పల్లి మండల కేంద్రంలో సిఎంఆర్ చెక్కుల ు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి

**కొట్‌పల్లి జనవరి 27, ప్రభాతవార్త;**
పల్లె పల్లెకు పైలట్ రోహిత్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో గ్రామాల అభివృద్ధి తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్‌రెడ్డి. కోట్‌పల్లి మండల కేంద్రంతో సహా తాండూర్ నియోజకవర్గంలోని 6 గ్రామపంచాయతీల ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలకు 50, లక్షల చొప్పున మండల కేంద్రానికి కోటి రూపాయల నిధుల ు కేటాయించడం జరిగిందన్నారు. లింగంపల్లి, బుగ్గాపూర్, కోట్‌పల్లి, అన్నసాగర్, ఒగ్గులాపూర్ ఇందోల్, గ్రామాలలో పర్యాటించి గతంలో ఇచ్చిన అభివృద్ధి ప ంల ు ప్రారంభించారు. ఈసందర్భంగా రైతు వేదిక ప్రారంభో త్సవం మరియు కోట్‌పల్లి మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పర్యవేక్షించి కంటి అద్దాలు అందిచారు. మరియు, కోట్‌పల్లి, అన్నాసాగర్ గ్రామా లలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాలకు శంకుస్థాపన చేసి అనం తరం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ చెక్కుల ు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తాండూర్ నియోజకవర్గానికి అత్యధిక నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల దేశంలో ఎక్కడ లేవు అని అన్నా రు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభు త్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేం దర్, వైస్ ఎంపీపీ ఉమాదేవి, సర్పంచులు రామచందర్, శోభారాణి, లక్ష్మి, ఎంపి టిసిలు అంబిక రాజు, మండల పార్టీ అధ్యక్షులు సుందిరి అనిల్, మండల వ ర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్ యా దవ్, బిఆర్ఎస్ పార్టీ

## క్రీడల్లో రాణించి..దేశాన్ని వెలిగించాలి

### -విజేతలకు ట్రోఫీ అందజేసిన కేశంపేట జడ్పిటిసి

**నందిగామ జనవరి27, ప్రభాతవార్త :**
యువతపైనే దేశ భవిష్యత్ నిర్మితమై ఉందని, యువకులు క్రీడలో రాణించి దేశాన్ని వెలిగించాలని కేశంపేట జడ్పిటిసి తాండ్ర విషాలశ్రవణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన క్రీడాకారులకు నగదు పురస్కారంతో పాటు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగవేటలో మానసిక ఒత్తిడికి గురికావద్దని సూచించారు. కృషి, పట్టుదల, సాధన, సాధించాలనే తపన ఉంటే విజయాలు సోంతమవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడల్లో నైపుణ్యం ఉన్న ఆదరణ లేక వెలుగులోకి రాలేకపోతున్నారని అన్నారు. కాలం చాల విలువైందని, సమయాన్ని వృద్ధా చేసుకొని జీవితంలో నష్టపోవద్దని సూచించారు. షాద్‌నగర్ టౌన్ జాగృతి అధ్యక్షురాలు ఉమాదేవి మాట్లా డుతూ...యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఉల్లాసంతో పాటు ఉత్తేజాన్నిస్తుందన్నారు. మంచి క్రీడాకారులుగా ఎదిగి సమాజానికి, దేశానికి మంచి పేరు తెవాలని కోరారు.

### ఎపిఎల్ క్రికెట్ విజేత చెన్నై సూపర్ కింగ్స్

నందిగామ డిఎల్‌పి మైదానంలో నందిగామ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ముంబై ఇండియన్స్ ఫైనల్‌కు చెరుకున్నాయి. ఇరు జట్లు నువ్వా..నెనా రీతిలో తలపడ్డాయి. ఆదాక్షణం ఉత్కంఠతను రేకేత్తించింది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు క్రీడాకారులు బౌలింగ్, బ్యాటింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విన్నర్ కప్‌తో పాటు నగదు పురస్కారం అందుకున్నారు. ముంబై ఇండియన్ జట్లు రన్నర్ కప్‌తో పాటు నగదు అందుకున్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సీరిస్‌ను సల్మాన్ కైవాసం చేసుకున్నారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ నేత తాండ్ర శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్గనైజర్స్ తుప్పుడు శ్రీకాంత్, బోమ్మగల్ల చందు క్రీడాకారులు సందీప్, కరుణాకర్, దేవిడ్, సురేష్, రఘు, బాబు, సంపత్, పృత్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఎపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్ కప్‌ను అందుకుంటున్న సిఎస్‌కే జట్టు క్రీడాకారులు

## దేవనూర్‌లో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులు

### -పైలెట్ ఆధ్వర్యంలో యాలాలలో బిఆర్ఎస్ పటిష్టం : రవీందర్‌రెడ్డి



మాట్లాడుతున్న బిఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి

**యాలాల జనవరి 27, ప్రభాతవార్త :**
స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో యాలాల మండలంలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నట్లుమండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షునిఆధ్వర్యంలో దేవనూర్ గ్రామానికి చెందిన పలువురు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన నవీన్‌కుమార్, ఎండి మహమ్మద్, కె.శేఖర్, సురేష్, శ్రీనివాస్, అంబరి, సంజయ్‌కుమార్, సి.నరేష్, క్రిష్ణయ్య, కె.రాజు, రమేష్, రాజు, నర్సిములు, చందు, వెంకట్‌లతో పాటు సుమారు40 మంది వరకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రవీందర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం రవీందర్‌రెడ్డి, ప్రవీణ్‌లు మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో కాలం గడిపే బిజెపి నాయకుల మాటలు జనాలు నమ్మే స్థితిలో లేరన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధికి పాటుబడే ఎమ్మెల్యే నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. గ్రామాల రూపురేఖలు మార్చేందుకు ప్రతి గ్రామపంచాయతీకి రూ.50 లక్షలు విడుదల చేపించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతోందని తెలిపారు. తెలంగాణ సర్కార్ హాయంలో మహిళల, రైతుల అభివృద్ధికిపెద్దపీట వేయడం జరిగిందని గుర్తు చేశారు. మండలంలో యువతను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేస్తామని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు తిమ్మాయిపల్లి రాజు, వైస్ ఎంపిపి రమేష్, నాయకులు క్రిష్ణకుమార్, వెంకటయ్య మంత్రి, వార్డు మెంబరు జావీద్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ టైలర్, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న డిఆర్డీఏ డిపిఎం శ్రీనివాస్



ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతుల మీదిగా అందుకుంటున్న డిఆర్డీఏ డిపియం శ్రీనివాస్

**వికారాబాద్ జనవరి 27, ప్రభాతవార్త;**
డిఆర్డీఏ శాఖలో వ్యవసాయ జీవనోపాధి ఫుడ్ ప్రాసెసింగ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డిపిఎం)గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పనిచేసే విభాగంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు శ్రీనివాస్ ఉత్తమ అధికారిగా ఉన్నతాధికారులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని శ్రీనివాస్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా అదనపు ఎస్పీ రషీద్, డిఆర్డిఓ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న డిపిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, తన పనితీరు ఇంకా మెరుగుపరుచుకునేందుకు ప్రశంస పత్రం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. తాను ఉత్తమ అధికారిగా ఎన్నుకున్నందుకు జిల్లా కలెక్టర్ నిఖిల, డిఆర్డిఓ కృష్ణన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### ఉత్తమ అధికారిగా ఏఈ సురేష్‌రెడ్డి

విద్యుత్తు శాఖలో విధులు నిర్వహిస్తున్న కోట్‌పల్లి మండల విద్యుత్తు ఏఈ సురేష్‌రెడ్డికి జిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. పనిచేసే విభాగంలో ఉత్తమ పనితీరుకనబరిచినందుకు ఉన్నతాధికారులు ఎన్నుకున్నారన్నారు. ఈ సందర్భంగా గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని సురేష్‌రెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అదనపు ఎస్పీ రషీద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకు న్న సురేష్‌రెడ్డి మాట్లాడుతూ, తన పనితీరు ఇంకా మెరుగుపరుచుకునేందుకు ఈ ప్రశంస పత్రం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. తా ు ఉత్తమ అధికారిగా ఎ ్నకున్నందుకు జిల్లా కలెక్టర్ నిఖిల, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి సహకరిస్తా : అనిల్



పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామ పాఠశాల విద్యావాలంటీరుకు గౌరవవేతనాన్ని అందిస్తున్న అనిల్ తదితరులు

**పూడూరు, జనవరి 27 , ప్రభాతవార్త :**
గ్రామాభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని గ్రామ యువజన సంఘం నాయకుడు మొర్రి అనీల్ (బందయ్య) తెలిపారు. పూడూరు మండలం పరిధిలోని మిట్టకంకల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న విద్యావాలంటీరుకు ఒకనెల రూ,5వేల గౌరవవేతనాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ బస్‌స్టాండ్, క్రికెట్ గ్రౌండ్, హనుమాన్ మందిర్ వద్ద గ్రామస్తుల సౌకర్యార్థం తన సొంత ఆర్థిక సహాయంతో 26సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేయించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే మారుమూల గ్రామంగా పేరున్న మిట్టకంకల్ గ్రామ ప్రయాణీకుల సౌకర్యార్థం కనీసం బస్‌స్టాండులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. కనీసం కూర్చోవడానికన్నా కుర్చీలను ఏర్పాటు చేయాలన్న సదుద్దేశంతో బస్‌స్టాండ్‌తోపాటు గ్రామంలోకూడా సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు అనీల్‌ను శాలువా, పూలమాలలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ బాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### ..టీపీసీసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ మహరాజ్



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రమేష్ మహరాజ్

**పెద్దేముల్, జనవరి 27, ప్రభాతవార్త:**
అనారోగ్యంతో గత మూడు రోజుల క్రితం మృతిచెందిన విఆర్ఏ బాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం. రమేష్ మహరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దేముల్ మండలం గొట్లపల్లిలో భాధిత కుటుంబాన్ని యం.రమేష్ మహరాజ్, జడ్‌పిటిసి ధారాసింగ్‌తో కలిసి పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా యం.రమేష్ మాట్లాడుతూ విఆర్ఏ బాలు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. భాధిత కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేసారు. వారి వెంట హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు, కుర్వ మల్లప్ప, కుర్వ శేఖర్, చంద్రప్ప తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.2 లక్షల విరాళం

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్, జనవరి 27, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల కేంద్రంలోని సిపిఎస్ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ రూ.2 లక్షల విరాళం ప్రకటించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎస్ పాఠశాలను సందర్శించి తరగతి గదులను, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం తదితర వాటిని పరిశీలించిన అనంతరం ఆయన రూ.2 లక్షల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం వచ్చె 15వ ఆగస్టు నాటికి రూ.2 లక్షల విరాళం అందజేస్తానని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.2 లక్షల విరాళం ప్రకటించిన కోహీర్ శ్రీనివాస్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మెన్ సి.రాములు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోహీర్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఎస్ఎంసి చైర్మెన్



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ వరల కవితసురేష్

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 8వ వార్డు కౌన్సిలర్ వరల కవిత సురేష్ అన్నారు. ఎన్‌జిఓఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగుశిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలతో ఎవరూ బాధపడొద్దన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఉచిత కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. కంటి చికిత్సలు చేయించుకున్నవారికి అద్దాలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వరల సురేష్, నాగరాజు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కులసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాజాగౌడ్



రాజాగౌడ్‌కి నియామకపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**రాయపోల్, జనవరి 27, ప్రభాతవార్త :** బీసీ కులసంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన రాజాగౌడ్ నియమితులయ్యారు. శుక్రవారం ఖైరాతాబాద్‌లో నిర్వహించిన బీసీ కులసంఘాల ఐక్యవేదిక కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నరసింహాయాదవ్ రాజాగౌడ్ పేరును ప్రకటించారు. ఆనంతరం రాజాగౌడ్‌కి నియామకపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా రాజాగౌడ్ మాట్లాడుతూ.. బీసీ కులాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బీసీ కులాల ఐక్యవేక రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనను ప్రకటించినందుకు రాష్ట్ర అధ్యక్షులు నరసింహాయాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## సిద్దిపేటలో కుటీర పరిశ్రమను ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం



విజేతలకు బహుమతులు అందిస్తున్న చక్రధర్‌గౌడ్

**సిద్దిపేట రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కోసం కొత్తగా ఓ కుటీర పరిశ్రమను నిర్మిస్తున్నట్లు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని నీలిమ గార్డెన్స్‌లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు 74వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా 133 మందికి రూ. 6 లక్షల పైగా బహుమతులు, నగదును అందజేశారు. మొదటి బహుమతిగా రూ.51,111, రెండో బహుమతిగా ఇద్దరు విజేతలకు రూ.25,111, పదిమందికి మూడో బహుమతి విజేతలకు రూ. 11,111, 20 మందికి రూ. 5111 నగదుతో పాటు వంద మందికి వెండి భరిణెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్గిపెట్టల పరిశ్రమను త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. ఉగాది నాటికల్లా పరిశ్రమ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలో వంద మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలో వచ్చే లాభాలతో 1200 మంది తెలంగాణ అమరవీరుల కుటుంబానికి అందజేస్తానని వివరించారు. కార్యక్రమంల ఫౌండేషన్ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలి




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలని ఏఎస్ఐ మల్లేశం అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పిల్లల, మహిళా రక్షణ, ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు, మానవ హక్కులు, ఉమెన్ షీటీమ్, స్నేహిత, మహిళా సపోర్టు సెంటర్, ఈవిటీజింగ్, ర్యాగింగ్, గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బాలబాలికల రక్షణకై ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్కూల్, కాలేజీలలో అమ్మాయిలను ఎవరైనా వేదింపులకు గురిచేస్తే వెంటనే 100,8333998699, 7901640473,9494639498 నంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల శ్రీనివాస్, మహిళా కానిస్టేబుల్ రజిత, కానిస్టేబుల్ దుద్యా నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌కు కుర్చీలు అందజేత

**గజ్వేల్, జనవరి 27 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి లోని సిరి ఎన్‌క్లేవ్‌లోగల 5వ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అంగన్ వాడీ ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు మహ్మద్ ఉమేరా ఖాజాపాషాలు 20 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీలో ఉన్న చిన్నారులకు తనవంతు సహాయంగా కుర్చీలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ పి.నాగరాణి మాట్లాడుతూ అంగన్‌వాడీకి ఉమేరా ఖాజాపాషాలు కుర్చీలు ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మామిడి లావణ్య, చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీవర్షిణిని ఆదర్శంగా తీసుకోవాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** ఢిల్లీ ఈనెల 23న పార్లమెంటులో జరిగిన 'నేతాజీ లైఫ్ అండ్ లగేసీ అమెరికాల్' స్పీచ్ కాంపిటేషన్‌లో పాల్గొన్న సిద్దిపేట పట్టణానికి చెందిన బండవరపు శ్రీవర్షిణిని శుక్రవారం ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రదర్‌గౌడ్ జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో సత్కరించి రూ.11,111లను చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఢిల్లీ ప్రధానమంత్రి నరేంద్రమోడీతో జరిగిన ప్రోగ్రామంలో సిద్దిపేటపై అరా తీశారని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ శ్రీవర్షిణిని అదర్శంగా తీసుకోవాలన్నారు.



శ్రీవర్షిణికి చెక్కును అందిస్తున్న చక్రధర్‌గౌడ్ తదితరులు

# హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా 'పొన్నం'....!?

**హుస్నాబాద్, జనవరి 27, ప్రభాతవార్త**

హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో రానున్న సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేరు తెరపైకి వస్తోంది. కొద్దికాలంగా ఈ విషయంపై పుకార్లు షికారు చేస్తున్నాయి. హుస్నాబాద్ అభ్యర్థిత్వంపై ఇటీవల ఉమ్మడి కరీంనగర్‌లో సమావేశం జరిగినట్లు వార్తలు వినవస్తున్నాయి. ఈ పుకార్ల విషయంపై 'ప్రభాతవార్త' లోతుగా విచారించేందుకు ప్రయత్నం చేసింది. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీలో ప్రధానంగా పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న వారిని కదిలించగా వారు అనుమానంగానే ముక్తసరిగా సమాధానం చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో కొంతకాలం క్రితం పునఃప్రవేశించిన మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి కుమార్తె వివాహం విషయంలో బిజీ షెడ్యూల్‌లో ఉండటం మూలంగా ప్రస్తుతం క్యాడర్‌కు అందుబాటులో లేకపోవడం.. ఇటీవల ఒక సమావేశానికి హుస్నాబాద్‌కు విచ్చేసిన మాజీ ఎంపి పొన్న ప్రభాకర్‌గౌడ్‌ను కలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బలహీనవర్గాలకు చెందిన నేతలు కలిసి హుస్నాబాద్ శాసనసభ అభ్యర్థిగా ఉండాలని ఒత్తిడి తీసుకురాగా సమయాన్ని బట్టి చూద్దామని పొన్నం ప్రభాకర్‌గౌడ్ వారికి భరోసా ఇచ్చినట్లు సమాచారం. మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ప్రధానంగా రెడ్డి సామాజిక వర్గాల వారికి అండగా నిలిచి ఎన్నికల అనంతరం పట్టించుకోదని బలహీనవర్గాలకు చెందిన కాంగ్రెస్ క్యాడర్ తమ గోడును వెళ్లబోసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీలో భిన్నస్వరాలు విన్పిస్తున్నాయి. అభ్యర్థి విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని పార్టీలోని జిల్లా బాధ్యులు ఎలాంటి సమాచారం ఇవ్వలేనదని చెబుతూనే తాము మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ పార్టీని వదిలి వెళ్లిపోలేదని ఎవరు అభ్యర్థిగా టికెట్‌ను పొందినా తాము కాంగ్రెస్‌కు తోడుగా అండగానే నిలుస్తామని చెపుతున్నారు. తమకు తెలిసినంత వరకు అభ్యర్థి విషయంలో మార్పులు ఏమీ ఉండకపోవచ్చని అంటూ ప్రవీణ్‌రెడ్డి పార్టీలో తిరిగి చేరిన విషయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చేతుల మీదుగా శాలువా కప్పించుకుని టికెట్ హామీని పొంది వచ్చిన ప్రవీణ్‌రెడ్డినే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలే ఉంటాయని కాంగ్రెస్‌పార్టీ ప్రధాన క్యాడర్ భావిస్తోంది.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి (ఇన్‌సెట్‌లో మాజీ ఎంపి పొన్నం ఫొటో) ఫైల్‌ఫొటో



మాట్లాడుతున్న బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి

## హుస్నాబాద్‌లో మోడీ పరీక్ష పేపై చర్చ కార్యక్రమం

**హుస్నాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** పరీక్షల సమయంలో విద్యార్థులు సమయపాలన పాటించాలని బిజెపి నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పరీక్షల సమయం దృష్ట్యా విద్యార్థులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోడీ పరీక్ష పే చర్చ కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు తప్పకుండా సమయపాలన పాటించాలని, మళ్లీ మళ్లీరాదని వచ్చిన అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ జనగామ వేణు గోపాల్ రావు, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సతీష్, నాయకులు తోట స్వరూప, బోనగిరి రవి, పోలోజు రవిందర్, నాగార్జున్, రాంప్రసాద్, ఆశాడపు శ్రీనివాస్, కోమటి సత్యనారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడంలోనే నిజమైన తృప్తి : కౌన్సిలర్

**సిద్దిపేట రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** పేదలకు సేవ చేయడంలోనే జీవితంలో నిజమైనా తృప్తి లభిస్తుందని కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీ అనంద్ అన్నారు. పట్టణ మున్సిపల్ పరిధిలోని 37వ వార్డుకు చెందిన నూతన వధువు వివాహానిమిత్తం శుక్రవారం పుస్తెమట్టెలు బహుకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సహకారంతో కళ్యాణలక్ష్మీ పథకం అందేలా కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో చంద్లాపురం శివ, గుడికందుల నరేష్, పర్శరాములు, బయ్యరం యాదగిరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



కంటివెలుగు శిబిరంలో పరీక్షలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**మెదక్ అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని 19వ వార్డులో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. అనంతరం డాక్టర్ శివ్వ మణికంఠను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌ను స్థానిక కౌన్సిలర్ వంజరి జయరాజ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఒమర్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

**-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

**కొల్చారం, జనవరి 27 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన ఎం. యాదమ్మకు రూ.32 వేల విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కును నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్‌లో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, ఆపదలో ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగాయిపేట డీలర్ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి



తీగుల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కృష్ణమూర్తి

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ

**జగదేవ్‌పూర్, జనవరి 27 (ప్రభాతవార్త):** ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగిఉండాలని సబ్‌ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తీగుల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టం, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఈవ్‌టీజింగ్, షీటీమ్ ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలు భవిష్యత్తులో ఎన్నో అనర్థాలకు దారితీస్తాయని, విద్యార్థి దశలో ఉన్నతంగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని, చదువుకునే సమయంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా విద్యనభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని సూచించారు. ఎవరైనా వేధించినా, రోడ్డుపై అవహేళన చేసినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే 100కు లేదా కమిషనరేట్ వాట్సాప్ నెం.7901100100కు లేదా షీటీమ్ వాట్సాప్ నెం.7901640473కు ఫోన్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది వెంకటరమణారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల కళాశాలలో పరీక్షపై చర్చ కార్యక్రమం



పరీక్షపై చర్చ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 27 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని బాలికల కళాశాలలో శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్వహిస్తున్న విద్యార్థులకు సంబంధించి పరీక్షపై చర్చ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉదయ్ కిరణ్, ప్రధాన కార్యదర్శి సతీష్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తల్లి మందలించిందని యువకుడు ఆత్మహత్య

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 27 ప్రభాతవార్త:** తల్లి మందలించిందని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ పట్టణంలోని దుర్గా కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణంలోని దుర్గా కాలనీకి చెందిన ఎర్రి శివకుమార్ గురువారం సాయంత్రం పొలం వద్ద కల్లు తాగి పడుకోగా, ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డుపై పడిపోయాడు. తల్లి భవాని ఎందుకు తాగుతున్నావ్ అని మందలించడంతో తాగిన మైకంలో ఇంట్లో చీరతో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమంగా అవులను తరలిస్తున్న లారీ పట్టివేత

**సిద్దిపేట రూరల్, జనవరి 27, ప్రభాతవార్త :** సిద్దిపేట త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమంగా అవులను తరలిస్తున్న లారీనీ శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లారీ కాగజ్‌నగర్ నుంచి షాద్‌నగర్‌కు వెళ్తుండగా పోలీసులు అనుమానంతో లారీని అపి చూడగా అందులో 56 అవులు, దూడలు ఉన్నాయని తెలిపారు. అవులను మెదక్ జిల్లా మాసాయిపేట వద్ద గల గోశాలకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



లారీలో అవులను తరలిస్తున్న దృశ్యం

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన

**బెజ్జంకి, జనవరి 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్, తిమ్మాయి పల్లి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించి రూ.40 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం, మహిళ సంఘ భవన నిర్మాణానికు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో మండల వ్యాప్తంగా నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామ పంచాయతీ భవనాలను, అలాగే శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాల స్థలంలో నూతన భవనాలకై నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 90 శాతం మేర సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. నూతన భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, సర్పంచ్‌లు కవ్వ లింగారెడ్డి, టేకు తిరుపతి, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, ఎంపిడిఓ దమ్మని రాము, బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



వడ్డీరేట్లపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## పెరిగిన వడ్డీరేట్లను సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** పోస్టాఫీస్‌లలో పెరిగిన వడ్డీ రేట్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ పోస్ట్‌మాష్టర్ సత్యం కోరారు. శుక్రవారం పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఖాతాదారులకు, సిబ్బందికి పెరిగిన వడ్డీ ధరలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ నుండి పోస్టాఫీసుల్లో వివిధ పథకాలతో పాటు ఫిక్స్ డిపాజిట్‌లపై 8శాతం అధిక వడ్డీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి దగ్గరలోని పోస్ట్ ఆఫీస్‌లలో ఖాతాలు తెరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ విద్యాసాగర్, సిబ్బంది అలీమొద్దిన్, తిరుపతి, దీపిక, సుధాకర్, కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

**చిన్నకోడూరు, జనవరి 27, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అనంతసాగర్ సర్పంచ్ సామ కూర విజయలింగం అన్నారు. బాలాజీ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందన్నారు. మన ఊరు మన బడి పథకంలో ప్రభుత ్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల సంక్షేమానికి స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గంగ సరిత పర్శరాములు, బిఅర్‌డిఎస్ సీఈఓ బొక్కల లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన తంగళపల్లి రాజు గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకున్న 1999-2001 సంవత్సరానికి చెందిన ఇంటర్‌మీడియట్ బ్యాచ్ మిత్రులు శుక్రవారం అతడి కూతురు పేరుమీద రూ.1లక్ష 70 వేల ఆర్థిక సహాయాన్ని బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌చేసి కుటుంబ సభ్యులకు బాండ్ అందజేశారు. ఆర్థికసహాయం అందించినవారిలో బరిగెల మహేందర్, ఎండి స్టాలీ, నీలం లింగయ్య, సాదుల రాజేందర్ మిత్రులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకు ప్రభుత్వం కృషి : డిఎల్‌పిఓ



కంటి వెలుగు శిబిరం సిబ్బందితో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ వేదవతి

**జగదేవ్‌పూర్, జనవరి 27 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో అంధత్వ నివారణకు కంటి వెలుగు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని గజ్వేల్ డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతి అన్నారు. శుక్రవారం బస్వాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జగదేవ్‌పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ ఆలేటి మమతతో కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను వేదవతి ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మతో కలిసి పరిశీలించారు. కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. వృద్ధులకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చూడాలని సూచించారు. పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కంటిచూపు బాగుండాలన్న లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, సిఎం కెసిఆర్ దూరదృష్టితో తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కంటి వెలుగు శిబిరాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ అనసూయ, ఏపిఎం ఆనంద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వైద్యసిబ్బంది, వార్డుసభ్యులు, ఆశవర్కర్లు, వీఓఎలు పాల్గొన్నారు.

## కార్మికులకు 15 రోజుల పాటు శిక్షణ

**-బిఎన్‌ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి**



శిక్షణ పొందుతున్న కార్మికులతో బిఎన్‌ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు బిక్షపతి

**జగదేవ్‌పూర్, జనవరి 27 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాక్ సంస్థ సహకారంతో కార్మికులకు 15 రోజుల పాటు వివిధ రంగాలపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని బిఎన్ ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి తెలిపారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ఎలక్ట్రానిక్, హౌజ్ వైరింగ్, మిషనరీ, పెయింటింగ్, డెకరేషన్ తదితర కార్మికులకు జాతీయ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజుల పాటు శిక్షణ పొందిన కార్మికులకు ట్రైనింగ్ సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు రోజుకు రూ.300 అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణకు ఎంపికచేసిన కార్మికులకు దుస్తులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు సిహెచ్.లక్ష్మినర్సింలు, విజయసాగర్, నాగరాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల వత్తిడిని తగ్గించేందుకే పరీక్షా పే చర్చ

**గజ్వేల్, జనవరి 27 (ప్రభాతవార్త):** పరీక్షల వత్తిడిని జయించేందుకే విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్రమోడి పరీక్షా పే చర్చ కార్యక్రమం చేపట్టినట్లు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లికి చెందిన 5, 17 వార్డులలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధాని నరేంద్రమోడి ప్రసంగం టివి ద్వారా విద్యార్థులతో కలిసి వీక్షించారు. విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు క్లాస్ ఫస్ట్ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ కో-కన్వీనర్ ఎల్కంటి సురేష్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివ కుమార్, కిసాన్ మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు మర్కంటి ఏగొండ, నాయకులు మన్నె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న బిజెపి నాయకుల



కుంబామేళా గోడ పత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

## బంజారా సమాజ్ కుంభామేళాను విజయవంతం చేయాలి
### సంఘం అధ్యక్షులు రమేష్‌చౌహాన్

**సంగారెడ్డి, జనవరి 27 ప్రభాతవార్త:** అఖిల భారతీయ బంజారా సమాజ్ కుంభామేళాను విజయవంతం చేయాలని రాష్ట్ర బంజారా సేవా లాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్‌చౌహాన్ అన్నారు. శుక్రవారం ఆయన బంజారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 30 వరకు మహారాష్ట్రాలో గోద్రీ తండా, జలగాం జిల్లాలో బంజారా సమాజ్ కుంభామేళా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. కుంభామేళా బంజారా సమాజాన్ని సంఘటిత పర్చడానికి సంస్కృతి సాంప్రదాయాలను రక్షించుకోవడానికి తనధర్మాన్ని తాము రక్షించుకోవడానికి ఎంతో దోహదపడాలని ఈ కుంభ మేళా ఉద్దేశమన్నారు. ఈమేళాలో పృథ్విరాజ్ చౌహాన్ మహారాజ్, మహారాణ ప్రతాప్‌సింగ్, అమర్‌సింగ్, బిల్లా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ తపేశ్వరి శ్రీ రామ రావు మహారాజ్‌లు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి గిరిజనులు రవీందర్‌నాయక్, రాజు నాయక్, లక్ష్మ న్‌చౌహాన్, రఘు రాథోడ్, మోతీరాం పాల్గొన్నారు.

## కిషన్ నాయక్ తండా సర్పంచ్‌గా లక్ష్మణ్ రాథోడ్

**సంగారెడ్డి, జనవరి 27, ప్రభాతవార్త:** మండలంలోని కిషన్ నాయక్ తండా సర్పంచ్‌గా లక్ష్మణ్ రాథోడ్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్‌గా సేవలందించిన దేవుల బాయ్ అనారోగ్యంతో రెండు మాసాల క్రితం తిరిగిరాని లోకాలకు చేరిపోయింది. గ్రామ ఉప సర్పంచ్‌గా సేవలు అందిస్తున్న లక్ష్మణ్ రాథోడ్‌ను గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జరీ చేయడంతో శుక్రవారం లక్ష్మణ్ రాథోడ్ సర్పంచ్‌గా గ్రామ పంచాయితీలోన బాధ్యతలు స్వీకరించారు.

## సన్మానం అందుకున్న పంచాయతీ కార్మికులు



పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

**చౌటకూరు, జనవరి 27, ప్రభాతవార్త:** చౌటకూరు పంచాయితీ కార్మికులు తాము అందిస్తున్న సేవలకు గుర్తింపుగా సన్మానా లు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం గాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. తహసీలార్ కిష్టయ్య చేతుల మీదుగా పంచాయితీ కార్మికులు 6 మందికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఆర్ఐ నాగరాజు, యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, యువకులు మాణిక్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ
### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



రైతులతో మాట్లాడుతున్న కంఠారెడ్డి తిరువతిరెడ్డి

**నిజాంపేట, జనవరి 27, ప్రభాతవార్తః** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి, తిప్పన్నగుల్ల, కె.వెంకటాపూర్ గ్రామాలలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని బ్లాక్ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకువచ్చే సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని, రోబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, నిజాంపేట నూతన మండలంగా ఏర్పడి 6 సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటివరకు పక్కా భవనాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత్‌రావు, మ్యాడం బాలక్రిష్ణ, మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, జిల్లా యూత్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు లింగంగౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నసీరుద్దీన్, పంజా మహేందర్, మారుతి, మసుద్ అలి, కాకి రాజయ్య, నారాగౌడ్, లక్ష్మాగౌడ్, బాలరాజు, వంశీగౌడ్, వినోద్, మధు సూదన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, చంద్రం, మేదరి రాజు, సులేమాన్‌తో పాటు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాపింగ్‌మాల్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్

**సదాశివపేట, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రస్తుత తరుణంలో నాణ్యత కూడిన వస్త్రాలను విక్రయించాలని అదే విధంగా అందరికి అందుబాటు ధరలో అమ్మాలని పురపాలక సంఘం చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మన్ చింతగోపాల్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుభాష్‌రోడ్డులో బచ్చు తుల్జా రాం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయిరాం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా చైర్‌పర్సన్ జయమ్మ, వైస్ చైర్మన్ చింతగో పాల్‌లు హజరై ప్రారంభించారు కౌన్సిలర్లు నాగగౌడ్, ఆకుల శివకుమార్, చౌదరి ప్రకాష్, శ్రీసాయిరాం యాజమాన్యం ప్రకాష్, ముఖేష్ పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్స్‌కోసం నిధులు కేటాయింపు

ఆర్వి విశ్వవిద్యాలయం లిబరల్ విద్యకు ఉద్వేశించబడిన భారతదేశపు కొత్త యుగపు టైక్ డ్రివెన్ ప్రపంచవ్యాప్త విశ్వవిద్యాలయం 2023 ఆగస్టులో మొదలయ్యే రాబోయే అకాడమిక్ సంవత్సరానికి మెరిట్ స్కాలర్‌షిప్స్ కోసం రూ.10 కోట్లు కేటాయించింది. ఇది 500 ప్లస్ అండర్ గ్రాడ్యు వేట్, పోస్ట్ గ్రాడ్యువేట్, డిగ్రీ ప్రోగ్రాములు విద్యార్థులకు లబ్దిని చేకూ రుస్తుంది. ఈ సందర్భంగా బెంగళూరు ఆర్వి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ తాము అర్హతవున్న విద్యార్థులకు ఈ మెరిట్ స్కాలర్‌షిప్స్ ప్రకటించడాన్నిఆనందిస్తున్నామన్నారు.

## ఎంఎస్‌డీఈ వర్క్‌షాపుతో యువతకు మేలు

అప్రెంటిస్‌షిప్ ప్రక్రియను సులభతరం చేయడంతోపాటు భారతీయ యువత అప్రెంటిస్‌షిప్‌ను స్వీకరించేలా చేయడానికి నైపుణాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 36రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 250కు పైగా వర్క్ షాప్‌లను నిర్వహిస్తుంది. దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి తొలి వర్క్‌షాప్‌ను హైదరాబాద్ జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థలో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రానికుముదిని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏరంగంలోనైనా నైపుణ్యంతో కూడినకార్మికుల అవసరం ఉంటుందని అన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**కంగ్టి, జనవరి27 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం నారాయ ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమిపూజలు, శంకుస్థాపనలు చేశారు. తుర్కవడగావ్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును, నాగూర్ (కె) గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో వాల్మీకి కమ్యూనిటీ హాల్‌కు, రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు భూమిపూజలు నిర్వహించారు. అలాగే కంగ్టి గ్రామంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్డుకు, రూ.5 లక్షలు వ్యయంతో అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపా ల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో అవసరం ఉన్న చోట వీధుల్లో సీసీ రోడ్లను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి గ్రామంలో డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి పల్లెను అద్దంగా తయారుచేయాలని సర్పంచులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల పక్షాల ఉంటు దని, నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలను ప్రత్యే కంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నూతన మండల కేంద్రాలకు బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంబేద్కర్ మహానీయునిడిని గత ప్రభుత్వాలు మరిచిపోయాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి కులానికి కమ్యూనిటీ హాళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ భవనాన్ని అతి తొందరలో నిర్మిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటసీలు, ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు, వైస్ ఎంపీపీ రేఖ పాటిల్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సిద్ధు పాటిల్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్‌కె. గంగారాం, కంగ్టి గ్రామ ఇంచార్జి సర్పంచి నర్సమ్మ, కేవీపీఎస్ మండల అధ్యక్షులు రాహుల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గాజులపాడ సంతోష్ పాల్గొన్నారు.



అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం



బొంతపల్లిలో రైతు బీమా చెక్కును అందజేస్తున్న జెడ్పీటీసీ కుమార్‌గౌడ్

## రైతు కుటుంబాలకు భరోసా రైతు బీమా
### జెడ్పీటీసీ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, జనవరి 27, ప్రభాతవార్త:** బొంతపల్లి గ్రామంలోకొద్ది రోజుల క్రితం ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి అనే రైతు చనిపోవడం జరిగింది. సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతు భీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పిటీసీ కుమార్ గౌడ్ చేతుల మీదుగా చెక్‌ను వారి కుటుంబ సభ్యులకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేటి నవీన, ఎంపీటీసీ సురభినాగేందర్ గౌడ్, వీరభద్ర స్వామి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు సద్ది విజయభాస్కర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఘటాటి భద్రప్ప, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్, రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ సంజీవరెడ్డి, వార్డు సభ్యులు సురభివినోద్ కుమార్ గౌడ్, గ్యారాల మల్లేష్, ఇప్ప వినోద్, ఆశం జైపాల్‌రెడ్డి, భిక్షపతిరెడ్డి, రాంప్రసాద్ గౌడ్, సప్పటి మహేష్, గటాటి రమేష్, అప్ప మల్లన్నగారి శీను, శ్రీచూర్ణం చక్రపాణి, సత్తారావు హరికృష్ణ, పొన్న బోయిన లక్ష్మీనారాయణ, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఓంకార్

**జహీరాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మొగుడం పల్లి మండలం , అసద్ గంజ్ గ్రామ సర్పంచ్ ఓంకార్ అన్నారు. కంటి శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ మహేష్, మొగుడం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టరు సీతరామరాజు సందర్శించారు. అనంతరం డాక్టరు సీతరామారాజు మాట్లాడుతు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి డాక్టరు చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓంకార్, కంటి వైద్య శిబిరాం వైద్యాధికారి పృథ్విని, సి.హెచ్ఓ సత్యవతి, ఎ.ఎన్ఎంలు హేమమాలిని, అరుణ, రాములమ్మ, పంచాయతీ కార్యదర్శి , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు అనివార్యం, నిరంతరం : డాక్టర్ అరుణ

**పటాన్‌చెరు, జనవరి 27, ప్రభాతవార్త:** ఏ మానవ సమాజంలోనైనా మార్పులు, అభివృద్ధి అనివార్యం. ఏ సమాజమూ స్థిరంగా ఉండదు. అది ఎల్లప్పుడూ చలనశీలంగా ఉంటుంది. కానీ ప్రతి సమాజమూ దాని పూర్వ సంప్రదాయాల, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా నడుచుకుంటుంది అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని ఎస్ఎన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నృత్య విభాగం ప్రొఫెసర్, నటి డాక్టర్ అరుణ భిక్షు అన్నారు. లలిత కళలు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసే లక్ష్యంలో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ "ప్రదర్శనాత్మక భారత" (పెపర్ఫార్మేటివ్ ఇండియా) పేరిట శుక్రవారం నిర్వహించిన ఒక రోజు జాతీయ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోజువారీ జీవితంలో ప్రతి ఒక్కరం ఏదో ఒక సందర్భంలో నటించడం సహజమని, దానికొక కారణం కూడా ఉంటుందని ఆమె చెప్పారు. అలాగే ప్రజలు ఉల్లాసపరిచేందుకు, నూతనోత్తేజాన్ని ఇచ్చేందుకు కళాకారులు కళలు ప్రదర్శిస్తారన్నారు. మల్లన్నను కీర్తిస్తూ, మరికొన్ని ప్రత్యే సందర్భాలలోనే గొల్లలు ఒగ్గు కథ చెబుతారని, ఆ సంప్రదయం క్రమంగా మారి ఉద్యమాలకు కూడా ఊపిరిలూదిందని డాక్టర్ అరుణ చెప్పారు. నృత్య రూపకమనేది స్పష్టంగా తెలియక పోయిన పామరులు సైతం వాటిని చూసి ఉత్తజం పొందుతారని, అలాగే మన సంప్రదాయ నృత్యాలు వ్యాపార ప్రకటనలలో కూడా ప్రచారాస్త్రాలుగా మారయన్నారు. ఐఐటీ బాంబేలోని భాష-సాహిత్య అధ్యయనాల విశ్రాంత ఆచార్యుడు, హిందుస్తానీ శాస్త్రీయ గాయకుడు డాక్టర్ మిలింద్ మల్షే తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. సమకాలీన కాలంలో ప్రదర్శన సౌందర్యం డిజిటల్ యుగంలో వాటి తీరుతెన్నులు అనే అంశంపై నిర్వహించనున్న చర్చాగోష్టిలో ఐఐటీ హైదరాబాద్‌లోని డిజైన్ విభాగానికి చెందిన డాక్టర్ దీపక్ జాన్ మాథ్యూ కేరళకు చెండిన ప్రముఖ థియేటర్ ప్రాక్టీషనర్ ప్రొఫెసర్ చంద్ర దాసన్, సిలికాన్ ఆంధ్రా విశ్వవిద్యాలయం-ట్రిబుల్ ఐటీ హైదరాబాద్‌లోని సంగీత విభాగం అధ్యాపకులు డాక్టర్ టీకేఎల్ సరోజలు పాల్గొన్నారు. యునెస్కొ గుర్తింపు పొందిన సాంప్రదాయ భారతీయ కళారూపం "కుటియాట్టంన"ను సదస్సు ముగింపు సందర్భంగా ప్రదర్శించి సందర్శులందరికి ఆకట్టుకున్నారు. అంతకుముందు ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ డీఆర్పీ చంద్రశేఖర్ స్వాగతోపన్యాసం చేయగా, సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ మైథిలి మారాట్ అనూప్ వందన సమర్పణ చేశారు.

### ఘనంగా సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవం

"పరంపర" పేరిట ప్రతియోట నిర్వహించే సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవాన్ని (ఎత్నిక్ డే) శుక్రవారం గీతమ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా వివిధ రాష్ట్రాలు, దేశాల సంస్కృతులు, సంప్రదాయ వస్త్రధారణ దినత్సోవాన్ని (ఎత్నిక్ డే) శుక్రవారం గీతమ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పలు ప్రదర్శనలు చూపరులను మంత్రముగ్దులను చేశారు, అలాగే చెవులూరించే ఆహార పధార్థల స్టాళ్ళు అందరినీ ఆకట్టుకన్నాయి.



సిడిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు

## పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి
### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు

**పటాన్‌చెరు, జనవరి 27, ప్రభాతవార్త:** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్ల, ఆయాల సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం సిడిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఓ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ రంగంలో ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిచో వచ్చే నెల 1, 2, 3 తేదీలలో తెలంగాణ రాష్ట్ర మంత సమ్మె చేస్తామని హెచ్చరించారు. గత 20, 30 సంవత్సరాలుగా ఐసిడిఎస్‌లో పనిచేస్తున్నారని అన్నారు. అయిన వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత చట్టబద్ధమైన సౌకర్యాలు రాష్ట్రప్రభుత్వం కల్పించకపోవడం దారుణం అన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని అన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో హెల్త్ కార్డులు ఇచ్చారని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్, కేరళలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండుగ బోనస్‌లు ఇస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. 2022 లో అంగన్వాడీలకు మే నెలలో 1972 చట్ట ప్రకారం గ్రాట్యుటీ వర్తిపం చేయాలని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. 2017 నుండి 199 మంది టీచర్లు టిఎడిఎలు కోటి రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆవేధ నవ్యక్తం చేశారు. ఎన్‌హెచ్‌టీఎస్‌ఆప్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు విఠలమ్మ, రాణి, జమున, సునీత, శమాదేవి, మంజుల, గాయత్రి, ప్రమీల, ఇందిరా, ఇతర టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వద్దె ముద్దంగుల ఎల్లన్నకు సాహితీ పురస్కారం



సబ్బండ నాదం పుస్తకం

**గుమ్మడిదల, జనవరి 27, ప్రభాతవార్త:** గుమ్మడిదల తెలుగు సాహిత్యంలో ఉత్తమ గ్రంథాలకు తెలుగు యూనివర్సిటీ సాహిత్య పురస్కారాలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2020 సంవత్సరానికి తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలలో ఉత్తమ గ్రంథాలకు సాహితీ పురస్కారాలను ప్రకటించింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన కవి రచయిత గాయకుడు వద్దె ముద్దంగుల ఎల్లన్న వ్రాసిన సబ్బండనాదం ప్రజల పాటల గేయ కవిత పుస్తకాన్ని ఎంపిక చేసి సాహితీ పురస్కారాన్ని అందజేయ నున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగే ఓ ప్రత్యేక ఉత్సవంలో ఈ పురస్కారాలు అందజేయనున్నట్లు ఈ పురస్కారం కింద 20116 రూపాయల నగదుతో పాటు ఘనంగా సత్కరిస్తామని విశ్వవిద్యాలయ రిజనిష్టర్ ఓ ప్రతిక ప్రకటనలో శుక్రవా రం నాడు తెలిపారు. ఈ సందర్భంగా వద్దే ముంద్దంగుల ఎల్లన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మారుమూల పల్లెల్లో పుట్టి పెరిగిన కవులను రచయితలను గుర్తించడం గర్వించదగ్గ విషయమని సాహితీ పురస్కారం అవార్డుకు తనను గుర్తించి ప్రోత్సహిస్తున్నందుకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మైనార్టీ సబ్సిడీ లోన్ లబ్దిదారులు...
## బ్యాంకు ఐడెంటిఫికేషన్‌కు క్యాంపుకు హాజరుకావాలి
### రామాయంపేట మున్సిపల్ కమీషనర్ యాదగిరి

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 27, ప్రభాతవార్తః** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మైనార్టీ సబ్సిడీ లోన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న సభ్యులు ఈనెల 30వ తేదినాడు బ్యాంకువారు నిర్వహించే ఐడెంటిఫికేషన్ క్యాంపుకు హాజరు కావాలని రామాయంపేట మున్సిపల్ కమీషనర్ బి. యాదగిరి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ మైనార్టీ కార్పోరేషన్ సబ్సిడీ లోన్ కొరకు మున్సిపల్ పరిధిలోని భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎపిజివిబి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల వారు రుణాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారని అందుకు వారు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ఐడెంటిఫికేషన్ క్యాంపుకు తప్పకుండా హాజరై రుణాలు పొందాలన్నారు.

## మద్యపాన నిషేధంపై గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మాణం
### గ్రామ సర్పంచ్ కృష్ణవేణి మధుసూదన్‌రెడ్డి

**నిజాంపేట, జనవరి 27, ప్రభాతవార్తః** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ తమ్మన్నగారి కృష్ణవేణి ఆద్వర్యంలో గ్రామ సభ ఏర్పాటుచేసి గ్రామంలో మద్యం అమ్మరాదని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సంపూర్ణ మద్యపానం నిషేధం విధించామని, గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినా పదివేల రూపాయలు కొన్నవారికి ఐదువేల రూపాయల జరిమానా విధిస్తామన్నారు. మద్యం అమ్మినట్లు సమాచారం అందించిన వారికి 2 వేల రూపాయల నజరానా అందిస్తామని గ్రామపంచాయతీ పాలకవర్గంలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గ్రామంలో మద్యపాన నిషేధానికి సహకరించిన యువజన సంఘాలు, మహిళా సంఘాలకు గ్రామ పంచాయతీ తరపున ధన్యవాదాలు తెలిపారు. వార్డు సభ్యులు రాజేష్, శివరాములు, భూపాల్, బూదయ్య, మాజీ సొసైటీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి, బాలమల్లయ్య, ముష్టి మురళి, లక్ష్మన్, కిష్టయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు, ప్రజాప్రతినిధులు



సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**జోగిపేట, జనవరి 27, ప్రభాతవార్త:** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో జోగిపేట సిడిపిఓ కార్యాలయం ముందర శుక్రవారంనాడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు పనిభారం తగ్గించి రూ.26వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నలభై సంవత్సరాలుగా ఇందులో పనిచేస్తున్నా కనీసవేతనాలు అమలు చేయటం లేదని, కనీసం పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలేవి కల్పించటం లేదని విమర్శించారు. తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల్లో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, మన రాష్ట్రంలో గుర్తించకపోవటం దుర్మార్గమన్నారు. గ్రాట్యుటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా తెలంగాణలో అమలు చేయటం లేదని తెలిపారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు ఐదులక్షలు, హెల్పర్లకు మూడు లక్షలు ఇవ్వాలని, 2017 నుంచి ఇప్పటివరకు టిఏ, డిఏ, ఇంక్రిమెంటు, ఇంఛార్జ్ అలవెన్స్‌లు చెల్లించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తక్షణమే అవి చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు అందోలు డివిజన్ నాయకులు విద్యాసాగర్, అంగన్‌వాడీ టీచర్ల జిల్లా కార్యదర్శి మంగమ్మ, నాయ కురాలు అరుణ, శేఖమ్మ, స్వరూప, సావిత్రి, తుల్జమ్మ, సరళ, మేఘమాల పాల్గొన్నారు.

## ఉత్తమ సేవాలకు గుర్తింపుగా అవార్డు



కలెక్టరు చేతుల మీదుగా అవార్డు అందుకున్న రవీందర్

**నారాయణఖేడ్, జనవరి 27 ప్రభాతవార్త:** ఉత్తమ సేవాలకు గానుఖేడ్‌లోని ఇంటిగ్రేటేడ్ హాస్టల్ వార్డెను కె.రవందర్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో జిల్లా కలెక్టరు డాక్టరు శరత్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, అదనపు కలెక్టరు వీరారెడ్డి, రాజర్షిషా తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 27, ప్రభాతవార్త:** పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ గుండు రవి అధ్వర్యంలో నిర్వహించిన రెండవ సెషన్ (జిఆర్‌కె గల్లి క్రికెట్ టౌర్నమెంట్)లో విజేతులగా నిలిచిన రన్నర్ టీంలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. టోర్నిలో జరిగిన తొమ్మిది మ్యాచుల్లో ఏడు జట్టులు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల రమేష్, కాలనీవాసులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత

**రామాయంపేట, జనవరి 27, ప్రభాతవార్తః** రామాయంపేట పట్టణానికి చెందిన నిరుపేద వదువు వివాహానికి పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు, బీఆర్ఎస్ నేత ఎర్రం ఆంజనేయులు పుస్తె మెట్టెలు అందజేసి అండగా నిలిచారు. శుక్రవారం నాడు పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం బసగల్ల సత్తవ్వ, పరుశరాములు దంపతుల కుమార్తె బసగల్ల మానస వివాహం జరుగగా వారికి పుస్తెమెట్టెలు ఇచ్చి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నూట ఒక్కమంది జంటలకు పుస్తె మట్టెలు అందజేసినట్లు ఆయన తెలిపారు. నిరుపేదలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని, ఎలాంటి ఆపద వచ్చినా తమను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రొయ్యల కిషన్, భూమకిషన్, గుడిస రాములు, శ్రీనివాస్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, భూషణంగౌడ్, సుబ్బారావు, భానుప్రకాష్, నవీన్ తదతరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న భవాని

**రామాయంపేట, జనవరి 27, ప్రభాతవార్తః** తన తండ్రికి తలకొరివి పెట్టి ఓ కూతురు కొడుకు లేని లోటు తీర్చింది. రామాయంపేట మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన జిన్న అశోక్ (43) శుక్రవారంనాడు అనారోగ్యంతో మృతి చెందగా కొడుకులేని తనకు ఆయన పెద్ద కుమార్తె భవాని తలకొరివి పెట్టి కర్మకాండ నిర్వహించింది. ఇలా ఒక ఆడపిల్ల తలకొరివి పెట్టడం పలువురిని కంటతడి పెట్టించింది.

### రోగుల భద్రతపై రౌండ్ టేబుల్ ఈ వెంట్‌లో చర్చ

రోగుల భద్రత, నాణ్యతకు సాంకేతికత అనుసరణ ఎలా దోహదపడుతుందనే అంశాలపై వాయిస్ ఆఫ్ హెల్త్‌కేర్, వోల్టర్స్ క్లువర్ ప్రముఖ వైద్య నిపుణులు ఆరోగ్య సంరక్షణ రంగ నాయకులతో కలిసి ఇటీవల నిర్వహించిన ఈ వెంట్‌లో చర్చించారు. ఈ సమావేశంలో పలు హాస్పిటల్స్‌కు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.జ్ఞాని మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన ఆరోగ్య సంరక్షణ సిబ్బంది కొరత ఆర్థిక స్థితిగతులు, రోగి భద్రత వంటి అనేక సవాళ్లను మనం ఆరోగ్య సంరక్షణ లో ఎదుర్కొంటున్నామన్నారు.

### ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో షార్ప్‌కొత్త ప్రింట్ సిరీస్ విడుదల

షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనేది షార్ప్ కార్పొరేషన్ జపాన్ యాజమాన్యంతో నడుస్తున్న భారతీయ అనుబంధ సంస్థ. షార్ప్ సంస్థ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ది పొందినవి. షార్ప్ సంస్థ ఇప్పుడు కొత్త జనరేషన్‌కు ఎంతగానో ఉపయోగపడే ప్రింటర్‌ను మార్కెట్లోకి లాంచ్ చేసింది. బీపీ-70సీ, బీపీ- 50సీ సిరీస్‌లతో కలర్ లేజర్ మల్టీఫంక్షన్ ప్రింటర్ల లైనప్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది.